


స్థాపితం : 1930

LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు


సంపుటి : 78 సంచిక 38 21-9-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-




### సమాల్ దెబ్బకు...

# పద్మవ్యూహంలో చిక్కుకొన్న ప్రభుత్వం!

విజిలెన్స్ కమీషనర్ రామచంద్ర సమాల్ పన్నిన పద్మవ్యూహంలో చిక్కుకుపోయింది రాష్ట్ర ప్రభుత్వం. అమాయకంగా కనిపిస్తూ, ఏమీ ఎరుగని వాడివలె మాట్లాడుతూ ఇటు అధికారులను, అటు మంత్రులను కూడా సాలెగూటిలో ఇరికించి వేశాడు సమాల్. పెద్ద పెద్ద కొమ్ములు తిరిగిన వారు కూడా ఆయన దెబ్బకు కుడితిలో పడిన ఎలుకలవలె గిలగిలలాడి పోతున్నారు.


సమాల్ ప్రశ్నలకు సమాధానాలేవి?

ప్రభుత్వంలోని అవినీతిని ఎత్తి చూపుతూ నివేదికలు ఇవ్వడం, లేఖలు వ్రాయడం కొత్తేమీ కాదు. విజిలెన్స్ కమీషనర్‌గా వున్న మూడేళ్లలో వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రధాన కార్యదర్శికి, ముఖ్యమంత్రికి కొన్నివేల ఉత్తరాలు వ్రాశారాయన. అయితే ప్రభుత్వ పెద్దలు వాటిల్లో ఒక్క దానినీ పట్టించుకున్న పాపాన పోలేదు. వచ్చిన వాటిని వచ్చినట్లే చెత్తబుట్టలోకి విసిరేసేవారు. విజిలెన్స్ కమిషన్ అనేది ప్రభుత్వంతో సంబంధం లేని సంస్థ అన్న ధోరణిలో ప్రవర్తించే వారు. పైగా సమాల్ ఒక పిచ్చివాడని, శాడిస్ట్ అని ఎగతాళి చేసేవారు. మంత్రులు, నేతలైతే అప్పుడప్పుడు ఆయన్ను పీకి పారేస్తామని రంకెలు పెట్టేవారు. అవినీతి పరులైన అధికారులు, ఉద్యోగులను రక్షించడానికి, వారి మీద వున్న కేసులు తప్పించడానికి తాము చేసే ప్రయత్నాలకు విజిలెన్స్ కమీషనర్ అడ్డం వస్తున్నాడన్నదే వారి క్రోధానికి కారణం. దానితో సమాల్ చేసిన సిఫార్సులన్నింటినీ తిప్పికొట్టడం, అది వీలుకాని సందర్భాలలో ఆ ఫైళ్లను తొక్కిపెట్టడం చేసేవారు. ఆయన రిటైర్ కావడంతో పెద్ద పీడ తొలగిపోయినట్లు సంతోషపడ్డారు కూడా. కానీ రిటైర్‌మెంట్ తర్వాత సమాల్ సంధించిన నివేదిక అనే అస్త్రం తమను ఇంతగా వుక్కిరి బిక్కిరి చేస్తుందని ఎవరూ వూహించలేదు.

> సాధారణ రాజకీయవాదులు చేసే ఆరోపణలకు, సమాల్ చేసిన వాటికి చాలా తేడా వుంది. చేసిన ఆరోపణలన్నింటికి సమాల్ దగ్గర ఆధారాలు ఫైళ్లు వున్నాయి.

విజిలెన్స్ కమీషనర్‌కు హైకోర్టు న్యాయమూర్తి హోదా వుంది. విజిలెన్స్ కమీషన్‌కు అన్ని ప్రభుత్వ ఫైళ్లను పరిశీలించి, తప్పుఒప్పులను నిర్ణయించే అధికారం వుంటుంది. ఆ పదవిలో మూడేళ్ల పాటు వున్న రామచంద్ర సమాల్ కొన్ని వేల ప్రభుత్వ ఫైళ్లను పరిశీలించారు. వందలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల చర్యలను సమీక్షించారు. తప్పు జరిగినట్లు సందేహం వచ్చిన చోట నిశిత విచారణ జరిపించారు. సాక్ష్యాధారాలు సేకరించారు. వాటన్నింటినీ ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదించారు. అవినీతిపరులైన అధికారుల మీద చర్య తీసుకోమని, శాఖాపరమైన విచారణ జరిపించమని, కోర్టులలో కేసులు వేయమని సిఫార్సు చేశారు. జలయజ్ఞం కాంట్రాక్టర్ల దోపిడీపై పలు దర్యాప్తులు జరిపించారు. దోపిడీని నిర్ధారించారు. మునిసిపాలిటీలలో జరిగే గోల్మాల్ పనులను కనిపెట్టి రికార్డ్‌చేశారు. ఆయన తయారుచేసిన ఫైళ్లు గుట్టలు గుట్టలుగా పడి వున్నాయి విజిలెన్స్ కమిషన్‌లో. ఆయన రిటైర్ అయ్యారు కాబట్టి, వాటికి పాతర వేసేయవచ్చునని భావించిన వారికి ఇప్పుడు గొంతులో పచ్చి వెలక్కాయ పడింది.

ఈ మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అవినీతిమయమై పోయిందన్నది సమాల్ నివేదిక సారాంశం. అందులో

తొరవ 14వ పేజీలో

## కందిరీగల తుట్టె కదిలిస్తున్నారు!

సరైన పత్రాలు లేకుండా కొనుగోలు చేసిన భూముల రిజిస్ట్రేషన్‌లన్నీ రద్దు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించడం ఖాయంగా కనపడుతున్నది. ఒక రకంగా చెప్పాలంటే కందిరీగల తుట్టె కదిలించబోతున్నాడు ముఖ్యమంత్రి. పోరంబోకులు, శివాయిలు, అసైన్డ్ భూములు, డి ఫారమ్ పట్టాలు, దేవాదాయ, వక్ఫ్‌బోర్డులకు చెందిన ఆస్తులను 1999 తర్వాత ఎవరు రిజిస్టర్ చేయించుకుని వున్నా చెల్లదని ఒకే ఒక్క జిఓతో ప్రకటన చేస్తున్నది ప్రభుత్వం. రాష్ట్రంలో ఈ కోవకు చెందిన భూముల విస్తీర్ణం లక్షల ఎకరాల్లో వుంటున్నదని అంచనా. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, వంటి నగరాల్లో కూడా వేలాది ఎకరాల భూమి ఈ కోవలో వుంది. ఆయా స్థలాలలో బహుళ అంతస్తుల వాణిజ్య సముదాయాలు, పక్కాఇళ్లు, భారీ బంగళాలు, పాఠశాలలు, కళాశాలలు, ఇతర సంస్థలు నెలకొని వున్నాయి. భూ ఆక్రమణదారుల నుంచి చవకగా వస్తున్నాయని కొందరు కొంటే, తెలియక కొల్లా

తొరవ 14వ పేజీలో

## ఎంతటి పెద్ద మనుషులో...!

రామచంద్ర సమాల్ నివేదికలో అవినీతిపరులుగా ముద్ర పడిన తన మంత్రులు, తన పేషీ అధికారులు చాలా పెద్దమనుషులని కండక్ట్ సర్టిఫికేట్ ఇచ్చారు ముఖ్యమంత్రి. అంత పెద్ద మనుషుల మీద అంతంత నిందలు వేయడం అన్యాయమని తెగ బాధపడి పోయారాయన. నిజంగా ఎంత గొప్ప పెద్ద మనుషులో వారు?

హోంమంత్రి జానారెడ్డి విషయమే తీసుకుందాము. తనకు ముఖ్యమంత్రి ఇచ్చిన మెచ్చుకోలు సర్టిఫికేట్లు చాలవని, తనకు తానుగా కూడా కొన్ని ఇచ్చుకున్నాడు జానారెడ్డి. తనది మచ్చలేని చరిత్ర అని, తను అడగకుండానే మంత్రి పదవి తన ఇంటి గుమ్మం వద్దకు వచ్చి వాలిందని, తనను ఇప్పటి వరకూ ఎవరూ వేలెత్తి చూపలేదని గొప్పలు చెప్పుకున్నాడు. కానీ హోంమంత్రి పేషీతో కనీసపాటి పరిచయం కలిగిన ప్రతి పోలీస్ అధికారికి ఆయనెంత పెద్దమనిషో చాలా చాలా బాగా తెలుసు. డిఎస్‌పి అయితే ఐదు లక్షలు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అయితే మూడు లక్షలు ముట్టచెప్పనిదే ఒక్క బదిలీ ఉత్తర్వు కూడా వెలువడదన్నది బహిరంగ రహస్యం. ముఖ్యమంత్రి పేషీ కార్యదర్శి భాను చరిత్ర జగద్విఖ్యాతం. ఇరిగేషన్ టెండర్లను తారుమారు చేయడంలో, కాంట్రాక్టర్ల నుంచి వాటాలు దండడంలో ఆయన ఎంత ఘనాపాటో సెక్రటేరియట్‌లోని ఏ గోడనడిగినా, చెట్టు, పుట్టను పలకరించినా కథలు కథలుగా చెప్తాయి. ఇరిగేషన్ శాఖలో కార్యదర్శులు ఎక్కువ కాలం నిలువలేకపోవడానికి కూడా కారణం ఆయనే అనే ప్రచారం వుంది. జస్వత్ హాస్సేన్ నిజంగా మచ్చలేని వ్యక్తి. నీతి నిజాయితీల విషయంలో వేలెత్తిచూపే పరిస్థితి ఉదయించదు. కానీ సమాల్ ఆరోపణ చేసింది ఆయన మీద కాదు; ఆయన వియ్యంకుడి మీద. లంచం తీసుకొంటూ టివి ఛానల్ కెమెరాలకు కూడా దొరికి

తొరవ 14వ పేజీలో



## ఉదయగిరి అడవుల్లో పోలీసులు

మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి దంపతులపై మావోయిస్టులు మందుపాతరతో హత్యాయత్నానికి పాల్పడడంతో జిల్లా అంతటా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉదయగిరి నియోజక వర్గంలోనూ పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తు

### విద్యానగర్ పేలుడు తర్వాత గాలింపు!

న్నారు. గతంలో ఉదయగిరి, సీతారామపురం, మర్రిపాడు మండలాల్లోని కొండ కింద గ్రామాల్లో నక్సలైట్ల సంచారం వుండేది. పదేళ్ల క్రితం మర్రిపాడు మండలం అలలవాగు వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో నక్సల్స్ తప్పించుకోవడం, ఇటీవల కాలంలో బాట సింగన్నపల్లె సమీపంలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులు పెద్ద సంఖ్యలో చనిపోవడం తెలిసిందే. వీటన్నింటిని పరిగణలోకి తీసుకొన్న పోలీసులు ఉదయగిరి చుట్టు పక్కల గ్రామాల్లో

తొరవ 14వ పేజీలో



పొగతోటలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద కెవిఆర్ బ్రదర్స్ చంద్రశేఖర్‌రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి తదితరులు.

## మద్యం మత్తులో బుచ్చి పల్లెలు

బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పల్లెలన్నీ మద్యం మత్తులో జోగుతున్నాయి. మండలంలో 15 పంచాయితీలు, 35 మజరా గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలు కొన్ని కోవూరు, మరికొన్ని అల్లూరు నియోజకవర్గాల పరిధిలోకి వస్తాయి. ఈ గ్రామాలన్నింటిలో మంచి

### బెల్టుషాపులేని ఊరేది?

నీరు దొరకని పరిస్థితులైతే ఉన్నాయి కాని మద్యం దొరకని గ్రామాలు, మద్యం షాపులు, బెల్టుషాపులు లేని ఊర్లేలేవు. మండలంలో ఎనిమిది మద్యం షాపులు ఉండగా, వీటికి అనుబంధంగా పల్లె పల్లెలో కనీసం నాలుగు బెల్టుషాపులు వున్నాయంటే పరిస్థితి ఏ విధంగా వుందో అర్థం చేసుకోవచ్చు. ఈ షాపుల వల్ల నిర్వాహకులు లక్షలు సంపాదిస్తుంటే కూలీనాలి చేసుకొనే పేద ప్రజలు, మధ్య తరగతి బతుకులు మాత్రం బుగ్గి అవుతున్నాయి. మండలం

తొరవ 14వ పేజీలో

# ఉదయగిరి దేశంలో వర్గపోరు

ఉదయగిరి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో విభేదాలు భగ్గుమంటున్నాయి. ఈ నియోజక వర్గానికి గతంలో ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించిన కంభం విజయరామిరెడ్డి, మాదాల జానకిరామ్‌లు ఎవరికి వారు పార్టీలపై తమ పట్టు నిలుపుకోవాలని తమదైన శైలిలో వ్యవహరిస్తుండడంతో టిడిపి రెండు వర్గాలుగా విడిపోయింది. గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి మాదాల, కంభంలకు ఒకరంటే ఒకరికి పొసగని పరిస్థితి ఏర్పడింది. విజయరామిరెడ్డికి మెజార్టీ కార్యకర్తల మద్దతు వుంది. మాదాల జానకిరామ్ రాజకీయాలలో తలపండిన నేత కావడం

### మాదాల - కంభంల మధ్య సమన్వయం లేదు

తోపాటు, టిడిపిని తమదిగా భావించే కమ్మ కులానికి చెందిన వ్యక్తి కావడం ఆయనకు కలిసివచ్చే అంశమనవచ్చు. కంభం ఈ సామాజిక వర్గం పట్ల తన హయాంలో వివక్ష చూపారనే అపవాదు వుంది. ఈ నేపథ్యంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉదయగిరిలో దేశం టిక్కెట్ కోసం రెండు వర్గాలు పోటీ పడుతున్నాయి. మాదాల నేరుగా దేశం సర్వాధినేత చంద్రబాబు నాయుడుతో రాజకీయాలు నెరుపుతుంటే, కంభం మాత్రం జిల్లా నేతలపైనే ఆశలు పెట్టుకొని వున్నారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో పదవి పొందిన వైటినాయుడుకు సొంతవూరు నర్రవాడలో భారీగా సన్మాన

తొరవ 14వ పేజీలో



నెల్లూరు సెంట్రల్ జైలులో ఫార్మసిస్టుగా పని చేసి బదలీ అయిన ఇస్మాయిల్‌ను సన్మానిస్తున్న జైలు సూపరింటెండెంటు ప్రసాదరావు, జైలు డాక్టర్ సుధాకర్ తదితరులు.



నెల్లూరు సుబ్రహ్మణ్యస్వామి గుడి వెనుక చర్మవ్యాధుల క్లినిక్ నిర్వహించే డాక్టర్ సి.శ్రీధర్‌రెడ్డి తన క్లినిక్ 16వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

## బుచ్చి అయ్యోర్ల... బరితెగింపు!

ఒకప్పుడు బతకలేని వాడు బడిపంతులు అనేవారు. కాని నేటి ఉపాధ్యాయులు బతక నేర్చినవారు బడిపంతులు అని నిరూపిస్తున్నారు. బడి ఎగ్గొట్టి, చదువు చెప్పకుండా తండల్, వడ్డీ వ్యాపారాలు, రొయ్యల చెరువులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసే టీచర్లు ఎక్కువ మంది కనిపిస్తున్నారు. ఉపాధ్యాయుడు అనే గౌరవానికి భంగం కలిగిస్తూ, ఉపాధ్యాయులు అంటే అసహ్యించుకునేలా జూదరులు, వ్యభి

### బడిమాని పేకాడుతున్నారు

చారులుగా వ్యవహరిస్తున్నారు బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కొందరు అయ్యోర్లు, ఉదయం లేచి డ్యూటీలకు పోకుండా రాజకీయ నాయకుల ఇళ్లల్లో చేరి వారికి భజనచేస్తూ పార్టీ కార్యకర్తలుగా కొంతమంది ఉంటుండగా, మరి కొంతమంది పేకాట ఆడుతూ కాలక్షేపం చేస్తున్నారు. కాగులపాడు చెరుకు తోటల్లో, రామకృష్ణనగర్‌లోని ఒక ఇంటిలో ఈ చతుర్ముఖ పారాయణం జోరుగా జరుగుతుండగా బుచ్చి ఎస్ఐ శ్రీనివాసరావు దాడిచేసి రెడ్‌హ్యాండెడ్‌గా పేకాట

తొరవ 14వ పేజీలో

## కావలి వీధులన్నీ చెత్తమయం

కావలి పట్టణం చెత్త పట్టణంగా తయారయ్యింది. ప్రతి వీధిలోనూ టన్నులకొద్దీ చెత్త పేరుకు పోయింది. ప్రత్యేకించి 25వ వార్డులో పరిస్థితులు మరింత ఘోరంగా వున్నాయి. ఇక్కడ పలు విద్యా సంస్థలు వున్నా ఎవరూ శుభ్రత పాటించడం లేదు. ఏ కళాశాల యాజమాన్యం సరైన డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేసుకోకపోవడం దీనికి కారణమనొచ్చు. స్కూళ్లలోని దుర్గంధం మూలంగా డాక్టర్ లక్ష్మీనర్సారెడ్డి హాస్పిటల్‌కు వచ్చేరోగులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి పారిశుధ్య మెరుగుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, కళాశాలల యాజమాన్యాలతో

### మునిసిపాలిటీ ఏం చేస్తుంది?

మాట్లాడి వారు పారిశుధ్య శ్రద్ధ వహించే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



నేదురుమల్లి జనార్ధనరెడ్డి ప్రమాదంలో నుండి బయట పడ్డందుకు విడవలూరు మండలం నాయుడుపాళెం గ్రామంలో అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు పందిళ్లపల్లి అరుణమ్మ, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కోటీశ్వరరెడ్డి, హేమంత్‌రెడ్డి.

## కావలి వార్డు ఎన్నిక పోటా పోటీ

కావలి పట్టణంలో 25వ వార్డుకు

తొరవ 14వ పేజీలో


# నెల్లూరులో ఇంపోర్టెడ్ గాజులు


భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఏ దేశమేగినా... ఎందుకాలిడినా అన్నట్లు భారతీయులు



మన దేశసంస్కృతి సంప్రదాయాలను ఏ దేశంలో వున్నా ఆచరిస్తుంటారు, గౌరవిస్తుంటారు. ప్రపంచంలోని అన్ని దేశాలవారు భారతదేశ సంస్కృతికి ముగ్దులవుతుంటారు. అంతటి విశిష్టత మన దేశానికి సొంతం. మహిళల కట్టు, బొట్టు, నడక, నడవడిక, మాటతీరు అన్నింటిలోనూ ఇవి ప్రతిఫలిస్తుంటాయి. అలాంటి వాటిల్లో చెప్పుకోదగినవి చీరలు, గాజులు. చీరకట్టు భారతీయతను ప్రతిబింబించేటట్లు గాజులు దేశీయతను ప్రతిబింబ చేస్తాయనడంతో సందేహం లేదు. గాజులు అనేవి రాజుల కాలం నుంచి వాడుకలో వున్నవే. ఏ ప్రాంతానికి తగినట్లు ఆయా ప్రాంతాల వారు వారి వారి భాషలకు అనుగుణంగా కంగన్, బ్యాంగిల్స్, గాజులు అన్నా అన్నీ ఒకటే. ప్రాంతాలు వేరైనా, భాషలు వేరైనా మహిళలు అందరూ గాజులంటే ఎంతో ఇష్టపడతారు.

వాటిని వేసుకునేందుకు ఎంతో ముచ్చట పడుతారు. చాలా సంవత్సరాల వరకు మట్టితో చేసిన గాజులనే మహిళలు, యువతులు, బాలికలు వినియోగించారు. మహిళలు ఎంతో అందంగా అలంకరించుకొన్నా గాజులు ధరిస్తేనే పరిపూర్ణ అందం తొణికిసలాడుతుందనడంలో గాజుల ప్రాముఖ్యత ఎట్టిదో అర్ధమవుతుంది. కాలానికి అణుగుణంగా మార్పులు సంతరించుకొన్నట్లు గాజులు, గాజుల తయారీలోనూ అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. మట్టి



గాజుల స్థానంలో ప్లాస్టిక్ గాజులు ఎక్కువ కాలం వాడుకలో వున్నాయి. ఆ తర్వాత పూసలతో చేసిన గాజులు, తదితర రకాలు మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఎన్నో రకాల గాజులువున్నా అనేక రకాల గాజులను వాడినా మహిళలు బంగారంపై వున్న మక్కువతో బంగారు గాజులను ధరించేందుకు ఇష్టపడతారు. బంగారు గాజులు అన్ని బంగారు అంగళ్లలో దొరుకుతాయి. అయితే వీటికి భిన్నంగా విదేశాల్లో తయారైన బ్యాంగిల్స్‌ను అందిస్తుంది నెల్లూరు మండపాల వీధిలోని జైన్ సిల్వర్ ప్యాలెస్. ప్లాటినమ్ పాలిష్, రేడియం పాలిష్, లేజర్ కటింగ్, తదితర లేటెస్ట్ మోడల్ బ్యాంగిల్స్ ఇటలీ, సింగపూర్ దేశాల నుంచి దిగుమతి చేసుకొని నెల్లూరు ప్రజలకు అందిస్తుంది. వీటిలో 916 హాల్‌మార్క్ బ్యాంగిల్స్, రెండు, నాలుగు, ఆరు, ఎనిమిది గాజులను సెట్‌గా చేసి ఇంపోర్టెడ్ గాజులను అందుబాటులో వుంచుతుంది. పార్టీలకు ఫంక్షన్లకు వేసుకొనేందుకు ఎన్నో రకాల ఇంపోర్టెడ్ గాజులు జైన్ సిల్వర్ ప్యాలెస్‌లో సిద్ధంగా వున్నాయి.



# గృహశోభకు క్రిస్టల్ వస్తువులు!

ఇంటి అలంకరణకు ఎన్నో వెరైటీలు, అనేక రకాల వస్తువులు మార్కెట్‌లో లభిస్తున్నాయి. ఎప్పటికప్పుడు మార్కెట్‌లో లభిస్తున్న నూతన మోడల్స్‌తో విభిన్న ఆకృతులతో అలంకరణకు ఉపయోగించే బొమ్మలు వినియోగదారులను ఆకర్షించేలా ఇళ్లకు శోభను చేకూర్చేలా వస్తూనే వున్నాయి. బొమ్మలు, ఇతర వస్తువులను తయారు చేసేవారు మారుతున్న కాలానికి అనుగుణంగా, ముఖ్యంగా మహిళల అభిరుచులకు అనుగుణంగా అందమైన వస్తువులను, వివిధ రంగుల్లో తయారుచేసి మార్కెట్‌లోకి తెచ్చేందుకు ముందుటున్నాయి. ఏందిలే ఎప్పుడూ దొరికే బొమ్మలు, వస్తువులే కదా అనుకునేలా కాకుండా ఎప్పటికప్పుడు, కొంగొత్త అందాలతో, కొత్త వెరైటీలతో ఇంటిలో అలంకరించుకునేందుకు వీలుగా ఈ అలంకరణ వస్తువులు ఉత్పత్తి అవుతున్నాయి. వుడ్‌తో తయారైనవి, ప్లాస్టిక్, ఫైబర్‌తో తయారైన వస్తువులు, గ్లాస్ ఐటమ్స్, కేన్ వస్తువులు ఇలా రకరకాల మెటీరియల్‌తో తయారైన వస్తువులను అందరూ వినియోగించడం జరుగుతూ వుంది. అయితే కొత్తగా వచ్చిన క్రిస్టల్ ఐటమ్స్ చూపరులను ఇట్టే ఆకర్షించేలా రకరకాల రంగులు అద్దినట్లు వుండే ఈ బొమ్మలు మార్కెట్‌లో అందుబాటులో వున్నాయి. చూసేందుకు గ్లాస్ వస్తువులుగా అనిపించే ఈ క్రిస్టల్ ఐటమ్స్ ఎంతో అందంగా వుంటాయి. రాత్రి సమయాల్లో, లైటు వెలుతురులో ఇవి మరింత కాంతులు విరజిమ్ముతూ వుంటుండడంతో ఈ వస్తువులను కప్‌బోర్డులో అలంకరించేందుకు ఇంటిని ముస్తాబు చేసుకొనేందుకు ఎక్కువ మంది వీటిని కొనుగోలు చేస్తున్నారు. కొంగలు, బాతులు, పూల సజ్జలు, ఇలా



తొరవ 14వ పేజీలో



# చీరల సమాహారం ఐశ్వర్య శారీస్



వ్యక్తుల మనస్తత్వాలకు, వారి అభిరుచులకు, నడక, నడవడిలకు ధరించే దుస్తులు అద్దం పడతాయి. ముఖ్యంగా మహిళలు అందంగా కనపడేందుకు అధిక ప్రాధాన్యమిస్తారు. శరీర సౌందర్యాన్ని ద్విగుణీకృతం చేసుకొనేందుకు బ్యూటీ పార్లర్‌కు వెళ్తున్నట్లు కట్టుకునే వస్త్రాలు హుందాగా కనపడేందుకు, ఆకర్షణీయంగా వుండేందుకు తగిన వాటిని ధరించేందుకు ఇష్టపడుతారు. కళాశాలకు వెళ్లే యువతులు అయితే మంచి డ్రస్‌లను వేసుకునేందుకు ఉత్సాహపడతారు. మహిళల ఇష్టాఇష్టాలను దృష్టిలో వుంచుకొని అందరూ నచ్చే, అందరికీ మెచ్చే అన్ని రకాల చీరలను, డ్రస్ మెటీరియల్స్‌ను అందిస్తోంది నెల్లూరు రామ్మూర్తినగర్‌లోని ఐశ్వర్య శారీస్. సాధారణంగా గుడ్డల అంగళ్లలో దొరికే మామూలు చీరలతో పాటు, ప్రత్యేకంగా మహిళలు, యువతుల అభిరుచులను దృష్టిలో వుంచుకొని మరెక్కడా దొరకని చీరలను, డిజైనర్ వస్త్రాలను అందుబాటులో వుంచుతున్నారు ఐశ్వర్య శారీస్ నిర్వాహకులు లక్ష్మి, వెంకటరెడ్డిలు. సింథటిక్, పోచంపల్లి, గద్వాల్, మంగళగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, బెంగాల్ కాటన్ చీరలు ఎన్నో వెరైటీలు ఇక్కడ దర్శనమిస్తాయి. టస్సర్, సూపర్ నెట్, మణిపూర్ కోటా చీరలు, క్రేప్ వెరైటీలు ఎన్నో రంగుల్లో, విభిన్న మోడల్స్‌లో దొరుకుతున్నాయి. తక్కువ బరువుగల చీరలు, రాజస్థాన్ పటోలా శారీస్, గుజరాత్ పట్టు చీరలు, సూరత్ సింథటిక్ ఐటమ్స్ అమ్మకాలు నిర్వాహకుల అభిరుచిని తెలియజేస్తున్నాయి. ప్యూర్ జరీకోటా చీరలకు ఎంతో డిమాండ్ వుంది. అలాగే ప్యూర్‌క్రేప్, షిఫాన్, జార్జట్, చీరలైతే ఇతర షాపుల్లో దొరకనన్ని రకాలు ఐశ్వర్యలో కొలువుతీరి వున్నాయి. బెనారస్ పట్టుచీరలు, జైపూర్ చీరలతో పాటు చాందినీ శారీస్ అందుబాటులో వున్నాయి. ఈ చీరలతో పాటు ఇటీవల కాలంలో మహిళలు ఎంతో మక్కువ చూపుతున్న డిజైనర్ వర్క్ చీరలు ప్రత్యేకంగా దొరుకుతున్నాయి. కుందన్ వర్క్ జర్దోసీ వర్క్ స్ప్రింగ్ వర్క్ త్రెడ్ వర్క్ మిర్రర్ వర్క్ బ్లేస్ వర్క్ కళంకారీ

తొరవ 14వ పేజీలో



# ఈ జలదండగ యజ్ఞానికి స్వస్తి ఎప్పుడు?

రాష్ట్రమంతా జలయజ్ఞం జోరుగా జరుగుతుంటే, నెల్లూరు జిల్లాలో మాత్రం జలదండగ యజ్ఞం నిర్విఘ్నంగా కొనసాగుతున్నది. ఒక ఏడు రెండేళ్ళు కాదు, ఒకటికి రెండు దశాబ్దాలుగా నడుస్తున్నదీ దండగ మారి వ్యవహారం. నెల్లూరు జిల్లాకు జీవన వసతి అనదగిన జలవనరులు రెండంటే రెండు. మొదటిది సోమశిల, రెండవది కండలేరు. ఇవి రెండూ భారీ జలశయాలే. సోమశిలలో 72టిఎంసిల నీరు నిలబెట్టవచ్చు; కండలేరులో 78 టిఎంసిల నీళ్లు బిగపట్టవచ్చు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రకారం ఒక టిఎంసి నీటితో 15వేల ఎకరాల వరకు వరి పండుతుంది; ముప్పై వేల ఎకరాల వరకు తోటలు, మెట్టపంటలు సాగౌతాయి. అంటే దాదాపు నూటయాభై టిఎంసిల నీటి లభ్యతతో ఇరవై ఐదు లక్షల ఎకరాల వరకు సాగుయోగ్యం చేసుకోవచ్చన్న మాట. మన జిల్లాలో అంత సాగుభూమి లేదు. నెల్లూరు, కోవూరు డెల్టాల విస్తీర్ణం రెండున్నర లక్షల ఎకరాలు మాత్రమే. కావలి కాలువ, కనుపూరు కాలువల క్రింద మహాఅయితే మరొక రెండు లక్షల ఎకరాలు వస్తాయి. కండలేరు చెరువు పరిధిలోకి వచ్చే రాపూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, గూడూరు తాలుకాలలో కూడా ఐదారు లక్షల ఎకరాలకు మించదు సాగుభూమి. దీని అర్థం ఈ రెండు జలాశయాల నిండా నీరు నింపుకొని, డెల్టా కాలువల వ్యవస్థను ఆధునీకరించుకుంటే, వరసగా మూడేళ్ల పాటు వర్షాలు పడక పోయినా నెల్లూరు జిల్లా పొలిమేర్లలోకి కరువు రక్కసి అడుగు పెట్టలేదన్నమాట. ఒక్క ఉదయగిరి, కొంతమేర ఆత్మకూరు తాలుకాలు తప్ప తతిమా జిల్లా అంతా ఎప్పుడూ సస్యశ్యామలంగా కళకళ లాడుతుంటుంది. అది ఈ జిల్లా ప్రజల జీవన ప్రమాణాలను, ఆర్థిక స్థితిగతులను ఎంత గొప్పగా మెరుగుపరచగలదో మాటలలో వర్ణించి చెప్పలేము.



బంగాళాఖాతంలోకి పెన్నమ్మ పరుగు.

అయితే అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందన్నట్లు, ఇంత గొప్ప జల వనరులున్నా జలం మాత్రం దక్కడం లేదు రైతాంగానికి. సోమశిల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయి ఇరవై ఏళ్లకు పైగా కాలం గడిచి పోయింది. కానీ అప్పటి నుంచి ఇప్పటి వరకు దాని భూసేకరణ మాత్రం పూర్తి కావడం లేదు. ఈ మధ్యలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి. జిల్లా నుంచి ఎందరో మంత్రులైనారు. ముఖ్యమంత్రిత్వం కూడా దక్కింది. ఎందరో ఎమ్మెల్యేలు ఎన్నికలలో గెలిచి పదవులనుభవించారు. కూటికి లేని దశ నుంచి కోట్లకు పడగలెత్తారు. కానీ ఆ చిన్న పాటి పని పూర్తి చేయలేక పోతున్నారు. బిజెపి నేత ఎం.వెంకయ్యనాయుడు అధికారంలో ఉన్న కొద్దికాలంలో సోమశిలకు మోక్షం కల్పించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేశారు. అప్పటి ప్రధాన మంత్రి వాజ్‌పాయిని ఒప్పించి, నిబంధనలు ఒప్పుకోవని అధికారులు అడ్డం పడినా వినిపించుకోకుండా 80 కోట్ల రూపాయల కేంద్ర నిధులు మంజూరు చేయించారు. కానీ వాటిని సద్వినియోగం చేసుకునే తీరిక, ఓపిక కూడా జిల్లాలోని తతిమా ప్రజాప్రతినిధులకు లేకుండా పోయింది. కడప జిల్లా ప్రాంతంలోకి వచ్చే కొద్దిపాటి భూమిని సేకరిస్తే సోమశిల రిజర్వాయర్‌లో 72 టిఎంసిల నీరు నిల్వ చేయవచ్చు. ఆ భూమి గుర్తింపు కూడా ఎప్పుడో జరిగి పోయింది. కానీ స్థానిక రాజకీయవాదుల ధనదాహం వల్ల ఎప్పటికప్పుడు భూ సేకరణకు ఆటంకాలు ఎదురౌతున్నాయి. రెండు జిల్లాల మంత్రులు, కలెక్టర్లు ఒక్క పూట సమావేశమై, గట్టి నిర్ణయం తీసుకుని; చిత్తశుద్ధితో అమలు చేస్తే, ఒకే ఒక్క వారంలో పూర్తి చేయవచ్చు భూసేకరణ తతంగాన్ని. కానీ దురదృష్టవశాత్తు మన జిల్లా రాజకీయ నాయకులలో ఆ మాత్రం ప్రజాప్రయోజన స్పృహ కూడా కనిపించడం లేదు. ప్రజలను దోచుకోవడం ఎట్లా అన్న యావ తప్ప, వారికి మేలుచేయడం ఎట్లా అన్న ఆలోచన లేకపోవడం వల్లనే సోమశిల ఇన్ని దశాబ్దాలుగా నిరుపయోగంగా పడి ఉంటున్నది.

ఈ వారంలో పెన్నా నదికి ఉధృత స్థాయిలో వరద వచ్చింది. ఈ రెండు మూడు రోజులలో లక్షాయాభై వేల క్యూసెక్కుల నీటిని సముద్రానికి వదిలేశారు. శ్రీశైలం నుంచి ఎన్ని లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రానికి వెళ్లిందో లెక్కే లేదు. కానీ సోమశిల రిజర్వాయర్‌లో మాత్రం 50 టిఎంసిలకు మించి నిల్వ చేయడం లేదు. అంటే తెలిసి తెలిసి 22టిఎంసిల నీటిని వృథా చేసుకున్నామన్నమాట.

రాష్ట్రంలో జలయజ్ఞం ఎంత ఉధృత స్థాయిలో నడుస్తున్నదీ చెప్పాల్సిన అవసరం లేదు. దాదాపు లక్షల కోట్ల రూపాయల అంచనాలతో పనులు జరుగుతున్నాయి. కలగానే మిగిలిపోక తప్పదనుకున్న పోలవరం, పులిచింతల, దేవాదుల, ఎల్లంపల్లి, ఇచ్చంపల్లి, హంద్రీ

కొరవ 14వ పేజీలో




Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.